Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 43 హైదరాబాద్ 04 సోమవారం, నవంబర్ 2024 పేజీలు: 8 రూ.3/-





# బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి



- కులగణనకు ప్రత్యేక కమిషన్ ఉండాలన్న ఆర్.కృష్ణయ్య
- కృష్ణయ్య విజ్ఞప్తిని పరిశీలించాలన్న తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై మంత్రివర్గ సహచరులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ వీణ నవంబర్ 3

తెలంగాణలో బీసీ కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి నేడు తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కులగణన అంశంలో తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఈ సమావేశంలో చర్చించారు. కులగణన కోసం ప్రత్యేక కమిషన్ వేయాలంటూ బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య కోరుతుండగా... కృష్ణయ్య విజ్ఞప్తిని వెంటనే పరిశీలించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారంలోగా దీనిపై నిర్ణయం వెలువరించాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సహచరులతో చర్చించారు. హైకోర్టు ఆదేశాలపై రేపటిలోగా చర్యలు తీసుకోవాలంటూ, ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వెనుకబడిన కులాల గణనకు తమ ప్రభుత్వం నిబద్ధతో పనిచేస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఈ సమీక్షకు హాజరయ్యారు.



## యూపీ సీఎం యోగికి బెదిరింపు కాల్..

### పురోగతి సాధించిన ముంబై పోలీసులు.. మహిళా టెక్కీ అరెస్ట్

తెలంగాణ వీణ నవంబర్ 3

ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్య నాథ్ ను చంపేస్తామని బెదిరించిన కేసులో ముంబై పోలీసులు పురోగతి సాధించారు. ముంబై నగరానికి సమీపంలోని థానే నగరంలో నివసిస్తున్న ఫాతిమా ఖాన్ (24)ను అరెస్ట్ చేశారు. పది రోజుల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుంటే 'బాబా సిద్ధిఖీ' మాదిరిగా చంపేస్తామని బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. పోలీసులు ఫాతిమా ఖాన్ ను అరెస్ట్ చేసిన విచారించిన తర్వాత తన ఫోన్ నంబర్ నుంచే బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని ఆమె అంగీకరించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన ఫాతిమా ఖాన్ మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆమె థానెలో తన కుటుంబంతో కలిసి జీవిస్తుందని, ఆమె తండ్రి టింబర్ బిజినెస్ చేస్తారని పోలీసు వర్గాల కథనం.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా మహాయుతి సర్కార్..

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ఫైర్

తెలంగాణ వీణ నవంబర్ 3



మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి' ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్ధానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ద్రోహంతో కొలువు దీరిన మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) సారధ్యంలోని మహాయుతి సర్కార్ హయాంలో రైతులు అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. 2019లో అప్పటి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల ప్యాకేజీతో ప్రతి పల్లెకు పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారని జైరాం రమేశ్ గుర్తు చేశారు. గత వేసవికల్లా ఐదేండ్లు పూర్తయినా ఫడ్నవీస్ తన హామీ నిలుపుకోలేకపోయారని, ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని చెప్పారు. మరత్వాడాలో ప్రతి గ్రామానికి తాగునీటి పంపిణీకి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు చేయలేదని జైరాం రమేశ్ ఆరోపించారు. 600 పై చిలుకు గ్రామాలు, 178 చిన్న గ్రామాలు నీటి కొరత ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్..

### - మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన



తెలంగాణ వీణ నవంబర్ 3

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. %-%భారతదేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశాం.ఈ స్కూల్ లో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయి. రూ.200 కోట్ల నిధులతో ఈ స్కూల్ నిర్మాణం చేపట్టాం. ఇందుకోసం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి రావడం చాలా సంతోషంగా ఉంది.ఇక్కడ ఉన్నావారు కాంగ్రెస్ సభ్యులు కారు. వీరంతా మా కుటుంబ సభ్యులు. రాష్ట్ర చరిత్రలో ఈసారి 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది. సన్న రకాలకు క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్నాం%-% అని చెప్పారు.సంక్రాంతి తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తాం.

# ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం..

## - కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఆగ్రహం

తెలంగాణ వీణ నవంబర్ 3

కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై ఆయన మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వారు.. కాళేశ్వరం మీద కక్షగట్టిన రైతుల పొట్టగొట్టినవాళ్లు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు.

సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్ లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్‌లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఏకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరం పై కమిషన్ లు వేసి విచారణ చేస్తున్న మీపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బంగ్లాదేశ్‌కు అల్టిమేటం..

### ఏడో తేదీ లోపు బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సప్లయ్ నిలిపేస్తామన్న అదానీ పవర్

తెలంగాణ వీణ నవంబర్ 3




పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ గట్టి షాక్ ఇచ్చింది. బకాయిలు చెల్లించక పోవడంతో బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా తగ్గించిన అదానీ పవర్.. బకాయిల చెల్లింపునకు గడువు పెట్టింది. ఈ నెల ఏడో తేదీ లోగా బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపేస్తామని అల్టిమేటం జారీ చేసింది. ప్రస్తుతం అదానీ పవర్ సంస్థకు బంగ్లాదేశ్ ప్రభుత్వం రూ.7,200 కోట్లు (850 మిలియన్ డాలర్లు) బకాయి ఉంది. ఈ బకాయి చెల్లింపు విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు, అదానీ పవర్‌కు మధ్య ఏమైనా సెటిల్మెంట్ జరిగిందా? అన్న విషయమై క్లారిటీ మిస్ అయ్యింది.

బకాయిలు చెల్లించడంతోపాటు సెక్యూరిటీ ఆఫ్ పేమెంట్ కోసం సుమారు రూ.1500 కోట్ల (170 మిలియన్ డాలర్ల)కు అక్టోబర్ 31 లోగా లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేయాలని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు అదానీ పవర్ డెడ్ లైన్ పెట్టింది. కృషి బ్యాంకు ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ ఇది పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ లో భాగం కాదని బీపీడీబీ వర్గాలు తెలిపాయి. డాలర్ల కొరత వల్ల విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడానికి మరో కారణం అని ఆ వర్గాల కథనం. ఫలితంగా అక్టోబర్ 31 నుంచి జార?ండ్ లోని గొడ్డా పవర్ ప్లాంట్ నుంచి 1496 మెగావాట్ల విద్యుత్ బదులు 724 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసింది.ఇటీవల రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్న బంగ్లాదేశ్ లో ఆర్థిక సమస్యలు కూడా ఉన్నట్లు కనిపిస్తున్నది. గత నెలలో సుమారు 90 మిలియన్ల డాలర్ల విద్యుత్ బిల్లుల బకాయిలను అదానీ పవర్ కు బీపీడీబీ చెల్లించినట్లు సమాచారం. నెలవారీ 90-100 మిలియన్ డాలర్ల విద్యుత్ బిల్లులకు కేవలం 20-50 మిలియన్ డాలర్లు మాత్రమే చెల్లిస్తూ రావడం వల్లే బకాయిలు పెరిగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక, రాజకీయ సంక్షోభం నేపథ్యంలో బంగ్లాదేశ్ పవర్ సంస్థలు పవర్ పర్చేజింగ్ తగ్గించుకుంటున్నాయి. ఎన్టీపీసీతోకూడిన జాయింట్ వెంచర్ బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్ షిప్ పవర్ కంపెనీ సైతం బొగ్గు కొరత వల్ల సగానికంటే తక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నది. అదానీ పవర్ తయారు చేసే విద్యుత్ మీద యూనిట్ కు రూ.10-12 పలుకుతుంది. ఇండోనేషియా, ఆస్ట్రేలియాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బొగ్గుతో తయారు చేస్తున్న విద్యుత్ చార్జీలు కాస్త ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

# హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సీవరేజ్ ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్ ల ఆవేదన పట్టించుకోని హె చ్ ఎం డబ్లు ఎస్ ఎస్ బి ఆధికారులు.

## దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించడం లేదు

తెలంగాణ వీణ/హైదరాబాద్ రిపోర్టర్

మెయిన్ టెనేన్స్ పనులు చేసే కాంట్రాక్టర్ జీవితాలను చికటిలోకి నెట్ తున్న హెచ్ ఎం డబ్లూ ఎస్ ఎస్ బి డివిజెన్ ఆధికారులు ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్స్ చేసిన మైంటెనెస్ పనులకు ప్రతి నెల వారు చేసిన పనులకు సెక్షన్ మేనేజర్ బిల్ రికార్డు చేసి సబ్మిట్ చేయాలి,కానీ సెక్షన్ మేనేజర్ ప్రతి నెల బిల్ రికార్డు చేయక మూడు లేదా నాలుగు నెలలు గడిచినా బిల్స్ రికార్డు చేయకుండా కాంట్రాక్టర్స్ అలాగే కాంట్రాక్టర్స్ పై ఆధారపడిన లేబర్స్ జీవితాలతో ఆడుకుంటున్నారు కొంత మంది సెక్షన్ మేనేజర్లు అలాగే వారి పై అధికారులు సరైన సమయంలో బిల్ సబ్మిట్ చేయకు పోవడం వలన కాంట్రాక్టర్స్ వారి కుటుంబాలతో పండుగలు చేసుకోలేక పోతున్నారు కాంట్రాక్టర్ లు పెట్టుబడి పెట్టి పని చేసి న తరువాత కూడా నెలలు గడిచినా అధికారుల వారి విధులు నిర్లక్ష్యం చేయడం వలన పనులు చేస్తున్న కాంట్రాక్టర్స్ వారి జీవితాలు రోడ్డున పడుతున్నాయి, వాటర్ బోర్డు ఫైనాన్స్ వారు ప్రతినెల రెండు నెలల కొకసారి ఫైనాన్స్ విభాగం వారు ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్స్ బిల్ అమౌంట్ పంపుతున్న సెక్షన్ మేనేజర్లు అలాగే డివిజన్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కాంట్రాక్టర్స్ బిల్ అమౌంట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు.డివిజన్ 2బి లో ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్స్ కు గత నాలుగు నెలల నుంచి జూన్ 2024 నుంచి సెప్టెంబర్ 2024 వరకు బిల్స్ చాలా కాంట్రాక్టర్స్ బిల్స్ పెండింగ్ లో ఉన్నాయని కాంట్రాక్టర్స్ చెపుతున్నారు డివిజన్ అధికారి జనరల్ మేనేజర్ గారి దృష్టికి తెలిపిన ఎలాంటి



స్పందన లేదు,సెక్షన్ మేనేజర్ పై పై అధికారికి తెలిపిన పబ్లిక్ కంప్లైంట్స్ ఉన్న కాంట్రాక్టర్స్ పనులు లేవని చెపుతారు అలాగే కాంట్రాక్టర్స్ నెలలో 15 రోజులవరకు ఎలాంటి కంప్లైంట్స్ లేవని చెప్పి పనులు ఇవ్వకుండా పై అధికారులకు కాంట్రాక్టర్స్ లేబర్ ను పంపలేదని కాంట్రాక్టర్స్ పై తప్పుడు సమాచారాన్ని ఇచ్చి కాంట్రాక్టర్స్ ఇబ్బంది పెడుతుంటారు, అలాగే ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్స్ చేసిన మెయింటేనెన్స్ పనులు చేసిన వెంటనే జెయో ట్యాగ్ చేయకుండా తర్వాత చేస్తానని వారికి ఇష్టం ఉన్నప్పుడు చేస్తారు అలా చేయడం వలన కాంట్రాక్టర్స్ చేసిన పనులకు సరైన గుర్తింపు లభించదు %ఝఅవస్త్రవతీ% చేయవలసిన కర్తవ్యం సరిగా నిర్వర్తింసక పొడం వలన ప్రజా సమస్యలు మరియు ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు, ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్స్ చేసిన పనులు మేనేజర్ పర్యవేక్షించి జియో ట్యాగ్ చేయాలి అలాగే ప్రతి నెల వారు చేసిన పనులకు మేనేజర్ ఎస్టిమేషన్ చేసి స్వయంగా ఎంబి బుక్ లో రికార్డు చేసి డివిజన్ జనరల్ మేనేజర్ గారి పంపాలి కానీ చాలా సెక్షన్స్ లో మేనేజర్లు వారి నిధులు నిర్వర్తించకుండ,కాంట్రాక్టర్స్ చేసిన పనులకు కాంట్రాక్టర్స్ ఎస్టిమేషన్,అలాగే ఎం బి బుక్స్ రికార్డింగ్ చేసుకొని సెక్షన్ మేనేజర్లు సంతకాల గురించి అలాగే డీజీఎం సంతకాల గురించి వారు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి వారి సంతకాలు తీసుకొని కాంట్రాక్టర్లు డివిజన్ లో సబ్మిట్ చేయాలి,బిల్ రికార్డింగ్ చేయడం నుంచి డివిజన్ %+వీ% గారికి పంపవలసి బాధ్యత మేనేజర్లు చేయాలి ఇన్ని ఇబ్బందులు పడుతూ కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నారు పెట్టుబడి పెట్టీ పనిచేస్తున్న చిన్న కాంట్రాక్టర్ లకు సకాలంలో వారికి బిల్ లు చెల్లించాలని వారి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు జలమండలి ఎం డి గారు కూడా అధికారులపై ఎంక్వైరీ చేయించి నిజా నిజాలు తెలుసుకోవాలని కాంట్రాక్టర్స్ విన్నపం.

# మల్లాపూర్ లో ఘనంగా అలైబలై ...

తెలంగాణవీణ , కాప్రా

కాప్రా సర్కిల్ మల్లాపూర్ లో టీడీపీ సీనియర్ నాయకులు సూర్ణం రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం అలై బలై క్రార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనభోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రేవూరి కిష్టయ్య ,మల్లేష్, సంఘం అధ్యక్షులు బక్కయ్య ,గట్టయ్య, శ్రీనివాస్, పర్వతాలు, మల్లేష్ వీరేష్ ,శ్రీశైలం, లింగం ,కోటి వీరస్వామి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప గుడి ఎలిఫెంట్ సర్కిల్ వద్ద అందరికీ గొంగడితో కురుమ సంఘం ప్రతినిధులు సన్మానించారు. కంది రాము, కంది రాములు, శ్రీధర్, యాదగిరి, రవి, బెల్లం శీను ,చిరునవ్వుల వీరేష్, నరసింహ బెల్లం రాజు కోటి సాంబరాజు కురుమలు పాల్గొని అలాయ్ బలై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.







## బండ్లగూడలో అధికారుల కూల్చివేసినా యథేచ్ఛగా వెలిసిన షెటర్లు

# నిబంధనలు నిల్ నిర్మాణాలు ఫుల్

యథేచ్ఛగా వెలుస్తున్న నిర్మాణాలు..

పట్టించుకోని అధికారులు...

ఫామ్ హౌజ్ నిర్మాణాలకు అనుమతులెక్కడ... ?

ప్రభుత్వ ఖజనాకు బారీ గండి...

అధికార పార్టీ ముసుగులో

అక్రమ నిర్మాణాలు...





తెలంగాణవీణ, కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో నిబంధనలను ఉల్లంఘించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇందుకు మున్సిపల్ పరిధిలో వెలుస్తున్న బారీ షెడ్ల నిర్మాణాలు, ఏలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న ఫామ్ హౌస్ లే నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోన్నారు. అక్రమ నిర్మాణాల పట్ల ఉక్కు పాదం మోపుతామన్న అధికారులు కొన్ని నిర్మాణాలపై మాత్రమే చర్యలు చేపడుతూ మరికొన్ని వాటిపై చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారీ తీస్తోంది. నిబంధనలు అందరికి ఒకేలా వర్తించడం లేదు. అధికార పార్టీకి చెందిన వారు విచ్చల విడిగా చేపడుతున్నా నిర్మాణాలకు అధికారులు వత్తాసు పలుకుతూ వదిలివేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో విచ్చల విడిగా భారీ షెడ్లు, షెటర్ల తో పాటు అనుమతులు లేకుండానే ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నా అదికారులు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలుకు పొంతన లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయితీలు మున్సిపాలిటీలో విలీనమైయినా ఇక్కడి పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాల పట్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనమని పలువురు బహిరంగగానే విమర్శిస్తున్నారు. చీర్యాల , అహ్మద్ గూడ , కీసర , దమ్మాయిగూడ , ప్రధాన రహదారికి పక్కనే భారీ షెడ్లు , కమర్షియల్ షట్టర్లు వెలుస్తున్నాయి. అక్రమమని అధికారులు కూల్చివేతలు చేపట్టినా యథేచ్ఛగా షెటర్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని అధికారులకే అక్రమార్కులు సవాలు విసురుతున్నారు. బండ్లగూడలో చేపడుతున్న షెటర్ల నిర్మాణాలను అధికారులు కూల్చివేసినా తమకేమి పట్టనట్లు షెటర్ల నిర్మాణాలు పూర్తిచేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ పరిధిలో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్తీక మాసం సందర్భంగా యాదాద్రి లో పోటేత్తిన భక్త జనం

తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:

కార్తీక మాసం పురస్కరించుకొని యాదగిరిగుట్టలో కొండపైన కిక్కిరిసిన భక్త జనం కార్తీక దీపాలను వెలిగించారు సత్యనారాయణ వ్రతాలు కోసం అధిక సంఖ్య లో భక్తులుపాల్గొన్నారు





# ఉచిత వైద్య శిబిరం

తెలంగాణ వీణ / కంటోన్మెంట్

దీపావళి పురస్కరించుకుని స్నేహ మిలన్ 2024 జైన్స్ ఆల్ ఇండియా ఫెస్టివల్ ఆదివారం క్లాసిక్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా జైన్ సమాజ్ చేపట్టిన అభినందన్ అనిల్ ప్రకాష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు,రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఛైర్మన్ మార్కెట్ యార్డ్ టి.ఎన్. శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం వీరు మాట్లాడుతూ..జైన్ లు సేవా భావంలో ముందుంటారని, ప్రతి ఒక్కరు రక్త దానం చేసి వేరే వారి ప్రాణాలు కాపాడుట లో ముందుండాలన్నారు.కంటి శిబిరంలో చూపు మందగించిన వారికి ఉచితంగా కంటి అద్దాల తో పాటు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవనీత్, సంజయ్ జైన్ ,దేవులపల్లి శ్రీనివాస్, శ్యామ్ రెడ్డి, దేవరాజ్, కుమార్ గౌడ్, ఫర్దీన్ తడిటరులు పాల్గొన్నారు..



తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల పరిధిలో ఓకే తరహా హత్యలు


**తెలంగాణ వీణ నవంబర్ 3**

మెదక్ జిల్లాలో వరుస హత్యలు పోలీసులకు సవాల్ గా మారాయి. తొమ్మిది రోజుల వ్యవధిలో రెండు ఒకే తరహా హత్యలు సంచలనం సృష్టిస్తున్నాయి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం స్థానిక పద్మనాభ స్వామి దేవాలయం వద్ద ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేశారు గుర్తుతెలియని దుండగులు. ఉదయం మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అయితే గత 24వ తేదీన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇదే తరహాలో గుర్తుతెలియని వ్యక్తిని బండరాయితో కొట్టి హత్య చేసిన అనంతరం పెట్రోల్ పోసి దహనం చేశారు.. ఆ కేసులో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయనప్పటికీ ఈరోజు అదే తరహాలో మరో హత్య జరగడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు హత్యకు గురవుతున్నట్టు స్థానికులు అనుమానిస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. పది రోజుల క్రితం జరిగిన హత్య కేసులో కూడా మృతుడు ఎవరు అనేది తెలియలేదు.. ఈరోజు హత్యకు గురైన మృతుడు కూడా ఎవరు అనేది తెలియలేదు. ఒకే తరహాలో హత్యలు జరగడంపై స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు, సంఘటన స్థలానికి మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, రామయంపేట సే వెంకటరాజా గౌడ్, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్లు చేరుకొని విచారణ చేపట్టారు క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు హత్య చేసిన వ్యక్తి ఎక్కడెక్కడ తిరగడమే విషయాన్ని డాగ్ స్క్వాడ్ ఆధారంగా హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు అనంతరం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మాట్లాడుతూ గత పది రోజుల క్రితం జరిగిన హత్యకు సంబంధించిన వ్యక్తి కూడా ఎవరు అనేది తెలియలేదని సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఆధారాలు




సేకరిస్తున్నామని, గతంలో జరిగిన హత్య ఈ హత్య ఒకరే చేసినట్టుగా అనుమానం ఉన్నట్టు ఆయన తెలిపారు,

# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆశీర్వచన చేశారు. ఎమ్మెల్యే తో కలిసి దైవ దర్శనం వెళ్ళినవారు మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ భూపాల్ రెడ్డి ,విట్టల్ యాదవ్.



# స్వామి వారిని దర్శించుకున్న జస్టిస్ ఎల్ నరసింహ రెడ్డి

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించు కున్న జస్టిస్ ఎల్. నర్సింహా రెడ్డి రిటైర్డు హై కోర్టు చీఫ్ జడ్జి. వారు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి భాస్కర రావు కార్యనిర్వాహణ అధికారి దర్శన ఏర్పాట్లు గావించి శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు



# పెద్ద అడిశర్లపల్లి మండలం నుండి బయలుదేరిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**పెద్ద అడిశర్లపల్లి నవంబర్ 03 తెలంగాణ వీణ**

హైదరాబాద్ లో నవంబర్ 03 నాడు జరిగే ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ కి నల్గొండ జిల్లా కో కన్వీనర్ మహేశ్వర చారి ఆధ్వర్యంలో డా బి.ఆర్ అంబేద్కర్ గారికి పూల దండ వేసి ఆశీస్సులు తీసుకొని పార్టీ ప్లీనరీనీ విజయవంతం చేయాలి అని మాట్లాడటం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మూడున్నర కోట్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ,ప్రజలకు అగ్రకుల ప్రభుత్వాలు కొన్ని వేల సంవత్సరాల నుండి అన్యాయం చేయడం జరుగుతుంది పేదలు అయినటువంటి పేదలకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు లేకుండా ఈ అగ్రకులాల రాజకీయ ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నారు అందుకనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కోసం ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధని మొదలుపెట్టింది అని చేశారు తెలంగాణ లో రాబోయే రోజుల్లో విద్య వైద్యం ఉపాధి మీద భయంకరమైన పోరాటాలే ఉంటాయి అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పి ఏ పల్లి మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు సుధాకర్ కార్యదర్శి ఆంజనేయులు, నాగయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఓల్డ్ నేరేడ్మెట్ లో ఘనంగా సదర్ ఉత్సవ వేడుకలు.

## హాజరైన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

ఓల్డ్ నేరెడ్మెట్ లోని మూడుగుళ్ళ వద్ద నేరెడ్మెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనానికి మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ,యాదవ సంఘం నాయకులు సుందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవులు దున్నపోతులతో విన్యాసాలను ప్రదర్శించారు. యాదవులు దున్నపోతులకు పూజలు చేసి ఓల్డ్ నేరెడ్మెట్ చౌరస్తాకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ యాదవులు ఈ సందర్బంగా యాదవులు నిశకల్మషం తో ఉన్న మనుషలని అన్నారు.యాదవులు అభివృద్ధి కోసం బీజేపీ ఎప్పుడు పాటుపడుతుందని అన్నారు. అనంతరం కార్పొరేట్ ని యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సుందర్ యాదవ, రాజు యాదవ, నరేందర్, సర్వేష్, చిన్న యాదవ,వెంకటేష్ యాదవ తదితరులు పాల్గొన్నారు.




# చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థకంగా శ్రీ సాయి మహదేవ్ నగర్ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

**తెలంగాణ వీణ మేడిపల్లి నవంబర్ 3**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ సాయిబాబా టెంపుల్ దగ్గర చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్ధంగా అతని కుమారుడు కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు,శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కొంతమంది దాతల సహాయంతో నిర్మించినటువంటి శ్రీ సాయి మహదేవ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ ,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ , ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,దర్గా దయాకర్ రెడ్డి,కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,సుభాష్ నాయక్,అనంత్ రెడ్డి,మద్ది యుగంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు మాదుగుల చంద్రారెడ్డి,పప్పుల అంజిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,బండారి రవీందర్,శ్రీధర్ రెడ్డి,యాసారం మహేష్,బోడిగే కృష్ణ, కుర్ర శ్రీకాంత్ గౌడ్,పెంటయ్య గౌడ్,కో ఆప్షన్ సభ్యులు బోడిగే రాందాస్,మేడిపల్లి వీర ఆంజనేయ స్వామీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,పవన్,సాయి మహాదేవ్ కాలనీ అధ్యక్షులు శాంతకుమార్,రమేస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకురాలు శ్రీలత బద్రునాయక్ , దుర్గ,కాలనీ వాసులు,శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాళీ మాత పూజలు

**తెలంగాణ వీణ/ ,కంటోన్మెంట్**

పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కంటోన్మెంట్ లోని తివోలి గార్డెన్ లో వివేకానంద బెంగాలి స్వర్ణశిల్పి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాళీమాత పూజలలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భాష, ప్రాంతం వేరైనా వ్యాపార, ఉద్యోగ రీత్యా ఇక్కడకు వచ్చి స్థిరపడినప్పటికీ ఆచారాలు, సాంప్రదాయాలను మరువకుండా ఎంతో ఘనంగా పండుగలను జరుపుకోవడం పట్ల అభినందించారు. ఎవరికి ఏ అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు బిశ్వనాథ్, సుజిత్ గోరాయి, తుషార్ సమంత, రాజు పండిత్, ఆనంద్ పాటిల్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి తదితరులు ఉన్నారు.



# బతుకమ్మ కుంటను పరిశీలించిన కార్పొరేటర్...

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి..**

ఈనెల 7వ తారీఖున బీహార్ వారు నిర్వహించే చాట్ పూజ కార్యక్రమానికి వినాయక నగర్ డివిజన్ పరిధిలోని బండ చెరువు బతుకమ్మ కుంట ను శుభ్రపరిచే క్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఆదివారం పరిశీలించారు.








# DNవెంకటేష్ సంతాప సభ..

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి అసెంబ్లీ ఆధ్వర్యంలో ఆదివారం ఓల్డ్ నేరెడ్మెట్ చెందిన బీజేపీ మల్కాజగిరి ఆసెంబ్లీ కన్వీనర్ డీఎన్ వెంకటేష్ సంతాప సభను నేరేడ్మెట్ లోని జీకే సరస్వతీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా నమ్మిన సిద్ధాంతం కొరకు, నిష్ఠ నిబతతో పార్టికి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు.. వారి కుటుంబానికి బీజేపీ కార్యకర్తలు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్సీ ఎన్ రాంచందర్ రావు ,, కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, ఊరపల్లి శ్రావణ్, సీనియర్ నాయకులు వీకే మహేష్ , గీత మూర్తి , ఆర్ కె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నరసింహ గౌడ్, ఆనంద్ గౌలికర్, రాము యాదవ్, వాసంశెట్టి శ్రీనివాస్ , భాను ప్రకాష్ , గీతా మూర్తి , ఉడుత నవీన్ , జిడి బాలచందర్ గౌడ్ , భక్కా నాగరాజు , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి , బత్తిని నరసింహ, రామచందర్ , డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని మౌనం పాటించి నివాళులు అర్పించారు






# అధికార పార్టీ నాయకులు హైడ్రా పేరును అడ్డుపెట్టుకుని వసూళ్లకు పాల్పడుతున్నారు-ఎమ్మెల్యే..కృష్ణారావు

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించిన, కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చిన అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు,ఆదివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మూసాపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో, స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్యకర్తలు డివిజన్లో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అరాచకాలను, మరియు హైడ్రా పేరుతో ప్రజలను అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు, హైడ్రా పేరును అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా వందల కోట్ల రూపాయలతో, మూసాపేట డివిజన్ ను అభివృద్ధి చేశామని, రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యలు, ట్రాఫిక్ సమస్యల నిర్మూలన చేపట్టామన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన నుండి నియోజకవర్గానికి ఒక్క రూపాయి బడ్జెట్ కూడా ఇవ్వకపోవడంతో, అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు ఏమైనా న్యాయం చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా చేసుకున్నారు తప్ప, అభివృద్ధి పైన దృష్టిసారించే ఆలోచన లేదన్నారు. పెద్దోళ్ల భవంతులను కూల్చడం మానేసి, పేదోళ్ల కడుపులు కొట్టడానికి హైడ్రా తీసుకువచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎలాంటి ఆపదలు వచ్చినా, వెన్నంటి ఉంటానని ఎవరు కూడా భయభ్రాంతులకు గురికాకూడదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, జిల్లా గోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాళీ మాత అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

## - కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.

**పటాన్ చెరు : నవంబర్ 03, తెలంగాణ వీణ :**

పటాన్ చిరు లోని జై మా కాళి పూజా కమిటీ ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో గల హనుమాన్ ఆలయం వద్ద జరుపుతున్న కాళీమాత ఉత్సవ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ గట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కాళీమాత ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా జై మా కాళీ పూజ కమిటీ సభ్యులు కార్పొరేటర్ కు శాలువాతో సన్మానించడం జరిగింది.




# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణం.

## - ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క

**జన్నారం 3 నవంబర్ (తెలంగాణ వీణ )**

ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన రాథోడ్ భీమ్ రావు కు మండల కేంద్రంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క హాజరై రాథోడ్ భీమ్ రావు దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఐటీడీఏలో ప్రభుత్వపరంగా వచ్చిన నిధులను సక్రమంగా వినియోగిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు, భవన నిర్మాణాలు చేపట్టడంలో రాథోడ్ భీమ్ రావు కృషి చేశారని తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని శేష జీవితం ఆనందంగా గడపాలని, అవసరమైన సమయంలో ఆదివాసి గిరిజనులకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.



# గార్వీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

హైదార్ నగర్ గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హైదర్ నగర్ గ్రామ పరిధిలోని, దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు పెద్దయెత్తున నిర్వహించిన ,గ్యార్వీ వేడుకల్లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలోని అన్నీ మతాలు కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు,. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమా ఆప్యాయతలతో సహాయపడుతూ, దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్నగర్ లో మొదలయ్యిందని, అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం, భూములను ఆరోజుల్లోనే ఇప్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





# అభిరుచి హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

**తెలంగాణ వీణ మేడిపల్లి**

**నవంబర్ 3**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో నూతనముగా ఏర్పాటుచేసిన అభిరుచి హెూటల్ ప్రారంభోత్సవం ఆదివారం నాడు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి .ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్ , కార్పొరేటర్లు ,కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఈప్రారంభోత్సవంలో పాల్గొని హెూటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.





## కాళీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన : మాదిరి ప్రిథ్వీరాజ్.

### – ఒడిశా వాసులతో కలిసి... దీపావళి వేడుకలు..

**పటాన్ చెరు : నవంబర్ 03, తెలంగాణ వీణ :**

ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్, బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఒడిశా వాసులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. పటాన్ చెరు పట్టణంలోని గౌతమ్ నగర్ లో నిర్వహించిన సంబరాల్లో భాగంగా ఆయన కాళీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.







## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా నవంబర్–03తెలంగాణ వీణ**

నర్సాపూర్, నారాయణ పల్లి , ర్యాకల్ దేవ్ పల్లి,రాములపల్లి గ్రామాల్లో సుల్తానాబాద్ మండలం,కందునూరిపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు ఐదు వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు ఐదు వందల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు తీసుకొని వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల గత సంవత్సర కాలంగా వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు.రైతులు యాసంగి పంటను అనురాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూచించారు అలా వేసుకోవడం ద్వారా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేస్తూ డిసెంబర్ నెలలోనే



నాట్లు వేసుకునే విధంగా నార్లు వసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి – రాజమల్లు,సమా రాజేశ్వర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ లు విజయ భాస్కర్ రెడ్డి ,సిరిగిరి శ్రీనివాస్,మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, సాయిరి మహేందర్, రాములు చిలుక సతీష్, వెగోలం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, సంతోష్ రావు , వెంకటేశ్వరరావు , సంతోష్ రావు,తిరుపతి గౌడ్ , సత్యం , అమ్ముల రమేష్ , వెంకటేష్ , రమేష్,కొండల్ రెడ్డి , శేఖర్,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు.

- కౌమి ఉర్దూ శిక్షక్ సంస్థ వారి ఆధ్వర్యంలో
- అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అహ్మద్ హాసిబుద్దీన్ వికార్ భౌతిక శాస్త్రం
- ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆర్ సి పురం కు అవార్డ్ వరించింది.

**రామచంద్రపురం: నవంబర్ 03, తెలంగాణ వీణ :**

ఢిల్లీ లో కౌమి ఉర్దూ శిక్షక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అహ్మద్ హసీబుద్దీన్ వికార్ కు జాతీయ ఉపాధ్యాయ అవార్డు పురస్కరించారు.

గతంలో కూడా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడి కి ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి పి.పి. రాథోడ్ పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వాసుల అలీ గుజ్జర్ మరియు ఉపాధ్యక్షుడు కుమార్ దాస్ రానా . ప్రొఫెసర్ నసీమ అక్బర్ శాంతి అరోరా తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలకు అతీతంగా సేవకుడిగా పని చేస్తా!

- ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి అండగా ఉంటా!
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్–03 తెలంగాణ వీణ**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా సేవకుడిగా పనిచేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ప్రైవేట్ లెక్చరర్స్ తో పాటు, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న నిరుద్యోగ సమస్యలను రూపుమాపుతానని ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని




అన్నారు. పట్టబద్దుల అభ్యున్నతే నా ఎజెండాగా ముందుకు పోతానని, ప్రైవేట్ ఉపాధ్యాయు లకు కనీస గౌరవ వేతనం అందేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనతో పాటు విద్యారంగా అభివృద్ధికి పట్టబద్దుల సంక్షేమానికి కృషి చేస్తానని స్కాలర్షిప్ బకాయిల విడుదలకు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవి కేవలం రాజకీయాలకే వాడుకున్నారే తప్ప పట్టపదులకు ఒరిగిందేమీ లేదన్నారు. పనికి తగ్గ వేతనం తో పాటు హెల్త్ కార్డులు, మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా నిలిచి ఆశీర్వదించండి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లే పట్టబద్దుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రైవేట్ లెక్చరర్స్ ఉద్యోగులు నరేందర్ రెడ్డి కి మద్దతు పలికారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి మునిందర్, తానిపర్తి తిరుపతిరావు, జిల్లా ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, కందుల సునీల్, ముత్యం నరేష్, మద్దెల రామకృష్ణ, ఎంబడి దేవేందర్, అంజి, సంతోష్, తదితరులున్నారు..







## అర్షధర్మ పరిరక్షణ బ్రాహ్మణుల బాధ్యత : మాజీ డిజిపి డాక్టర్ అరవిందరావు

### బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి: మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు

### బిఎస్ఎస్ ఆధ్వర్యంలో చాణిక్య వేదిక గా అర్షధర్మ పరిరక్షక్ అవార్డు ప్రధానం

**తెలంగాణ వీణ మేడిపల్లి నవంబర్ 3**

బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో బిఎస్ఎస్ చాణిక్య వేదికగా ఆదివారం నాడు ఆనంద్ బాగ్ క్రాస్ రోడ్ లోని బృందావన్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ డిజిపి డాక్టర్ అరవింద రావు, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు పాల్గొని ద్వీప ప్రజలనుచేసికార్యక్రమాన్నిప్రారంభించారు .

అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ "సర్వేజనా సుఖినోభవంతు " నిత్యము ఆరాధించే భగవంతుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ధర్మరక్షణకు పాటుపడే బ్రాహ్మణులు దేశం సుభిక్షంగా ఉంటుందని అర్ష ధర్మాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందని అన్నారు. ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ..సామాజిక చైతన్యం కలిగించే బ్రాహ్మణులు అర్ష ధర్మ పరిరక్షణ, తో పాటు బ్రాహ్మణులు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందినపుడే ఆయా రంగాల్లో బ్రాహ్మణులకు సముచిత న్యాయం జరుగుతుందని ఆ దిశగా చైతన్యం కలిగించవలసిన బాధ్యత మన మీద ఉందని అన్నారు. బిఎస్ఎస్ ఫౌండర్ చైర్మన్ అన్నదానం సత్యనారాయణ మాట్లాడుతూ... అర్షధర్మ పరిరక్షణకు బ్రాహ్మణులు నడుం బిగించాలని, బ్రాహ్మణుల అభివృద్ధికై బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య నిరంతరం పాటుపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణుల అభివృద్ధికి నిరంతరము పాటుపడే ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు రిటైర్డ్ డిజిపి ఐపీఎస్ డాక్టర్ కే అరవింద రావు చేతుల మీదుగా అర్షధర్మ పరిరక్షక్ అవార్డును ముఖ్య అతిథుల చేతుల మీదుగా వేదిక ముఖంగా ప్రధానం చేశారు.తదుపరి కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు, రాజకీయాలు బ్రాహ్మణుల పాత్ర, కార్తీక వనభోజనాలు, సనాతన ధర్మం పరిరక్షణ గృహిణిల బాధ్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎస్వి శర్మ, పున్నావ శ్రీధర్ బాబు, పాలకుర్తి శేషగిరిరావు,ఆర్ రామచంద్రమూర్తి, చెరువు రాంబాబు, అనంతలక్ష్మి, జీవన ఆదిత్య, ప్రబల విశ్వనాథం, శ్రీరామ్మూర్తి, జోష్న భాగ్యరేఖ సువర్చల కుమారి జయశ్రీ సూర్య కుమారి బ్రాహ్మణులంతా కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అకాల వర్షానికి నేలకొరిగిన వరి చేళ్లు

### - చేతికొచ్చే ముందు నేలకు ఒరగడంతో ఆందోళన చెందుతున్న రైతులు

### - ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**పెద్ద అడిశర్లపల్లి నవంబర్:03 తెలంగాణ వీణ**

అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా పలుచోట్ల వరి పంట వందల ఎకరాల్లో నేలమట్టం అయింది.దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. వరి వేసిన దగ్గర నుండి ఇప్పటివరకు కురుస్తున్న వర్షాల కారణంగా అరుగాలం కష్టపడిన,పెట్టిన పెట్టుబడి భారమవుతుందని ఆందోళన చెందుతున్నారు రైతులు. మండలంలోని పీ.ఏ పల్లి, గుడిపల్లి మండలాల్లో అజ్మాపురం,కేశంనేనిపల్లి, వివిధ గ్రామాలలో వేల ఎకరాలు పంట నష్టం వాటిల్లింది కురిసిన వర్షానికి వరిపైరు అడ్డం పడిపోయి నే లమట్టం అయ్యాయి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.



# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

### - పట్టభద్రులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలి

### కరీంనగర్ పట్టణ కేంద్రంలో పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ తెలంగాణ వీణ**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ బి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు... ఆదివారం కరీంనగర్ పట్టణ కేంద్రంలోని గిద్దె గిద్దె పేరుమండ్ల స్వామి ఆలయ మైదానంలో వాకర్స్ తో , జిల్లా గ్రంథాలయ లో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు

రానున్న రోజుల్లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ రానున్నదని దానికనుంగా కొన్ని మార్పులనుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిసమస్య లను పరిష్కరిస్తామన్నారు .. ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ అందిస్తున్నామన్నారు. . రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు ..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు..ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు..ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి



తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు... రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు లిమినిమమ్ బేసిక్ శాలరీలి ( %వీదీూ% )అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు..రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు... మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర ..

### భంగం వాటిల్లితే తెలంగాణా ఉద్యమ తరహాలో ప్రతిఘటిస్తాం..

### పాలకులపై ఒత్తిడి చేస్తున్న శక్తులు...

### ఓసి సంఘాల ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు .

**కరీంనగర్, తెలంగాణ వీణ నవంబర్ 3:-**



ఓసీల్లోని ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ప్రస్తుతం అమలులో ఉన్న పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయించేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు.ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణా ఉద్యమ తరహాలో ప్రతిఘటించి ప్రభుత్వాలను స్తంభింప జేస్తామని హెచ్చరించారు. ఆదివారం నగరంలో జరిగిన ఓసి సంఘాల ఐకాస సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అగ్రవర్ణ పేదలకు న్యాయం చేయాలని ఓసి సంఘాల ఐకాసఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా చేసిన అలుపెరుగని అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల పేదలకు విద్యా, ఉద్యోగ,ఉపాధి రంగాల్లో పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు.తెలంగాణా రాష్ట్రంలో ఈ రిజర్వేషన్ల అమలుకు రెండేళ్లపాటు జరిగిన సుదీర్ఘ ఉద్యమం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తుంటే సహించలేని కొందరు ఇట్టి రిజర్వేషన్ల రద్దుకు కుట్రలు పన్ని , ప్రకటనలు చేస్తూ వినతి పత్రాలు ఇచ్చి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఓసిల రిజర్వేషన్ల అమలు తీరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని రామారావు డిమాండ్ చేశారు.కుహనా శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు సంఘటితంగా ఎదుర్కొనేందుకు ఓసీ సంఘాలన్నీ మరోపోరాటానికి సిద్ధమవుతున్నాయని త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు .తాము ఎవరికి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాల్లోని పేదలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలన్నదే తమ ధ్యేయమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఓసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, చైర్మన్ తో పాటు పాలకవర్గాలను నియమించాలని పోలాడి రామారావు కోరారు .ఈ కార్యక్రమంలో ఓసీ ఐకాస రాష్ట్ర, వివిధ జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుడా..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024







# యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కరీంనగర్ లో

## కాసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు

# నియోజకవర్గ యువత నుంచి విశేష స్పందన

**తెలంగాణ వీణ నవంబర్ 3**

నవంబర్ 03వ తేదీ ఆదివారం కరీంనగర్ లోని టీఎన్జీవో హాల్ లో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు వేలాదిమంది నిరుద్యోగులు హాజరు అయ్యారు. ఈ మేళాలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నిరుద్యోగ అభ్యర్థులు రిజిస్ట్రర్ చేసుకున్నారు. ఫ్రెషర్స్ తో పాటు ఎక్స్ పీరియన్స్ ఉన్న అభ్యర్థులు కూడా పాల్గొన్నారు. 2016 నుంచి 2024 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఎంటెక్, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఫార్మ్, బీఫార్మ్, తో పాటు ఏదైనా పోస్ట్ గ్రాడ్యుషన్, డిగ్రీ, ఇంటర్, టెన్త్, ఐటీఐ డిప్లామా పూర్తిచేసిన విద్యార్థులు రిజిస్టర్ అయ్యారు. ఈ జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు అయిదువేల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన పలువురు అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందించారు. ఐటీ, ఐటీఈఎస్, మేనేజ్ మెంట్, బ్యాంకింగ్, ఫార్మా, మార్కెటింగ్, కోర్ టెక్నికల్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలతో పాటు వివిధ కేటగిరీల్లో ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. కాసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో ఆదివారం నిరుద్యోగ యువతకు నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున నిరుద్యోగ అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు తరలి వచ్చారు. పలు ప్రముఖ కంపెనీల యాజమాన్యాలు జాబ్ మేళాలో భాగంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశాయి.







# రేషన్ కార్డుల లింకుతో సంక్షేమ పథకాలకు దూరం

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం నవంబర్ 03**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ ఆదివారం పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోగా ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డుతో లింకు పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టి అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సామాజిక వేత్త, రక్తదాన సందానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం

**తెలంగాణ వీణకోరుట్ల, నవంబర్ 3:**

అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ మహానంది 2024 అవార్డుల ప్రధానోత్సవం హన్మకొండలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న-2024అవార్డు చైర్మన్ కామిశెట్టి రాజు అందజేశారు. చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు రక్తదానం చేయించడంలో ముందున్న కటుకం గణేష్ ను అవార్డుతో సత్కరించామని తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చు నని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు పేర్కొన్నారు.

3కేటీఎల్ పి 1 సామాజిక వేత్త, రక్తదాన సందానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం అందజేస్తున్న ఆ సంస్థ చైర్మన్ కామిశెట్టి రాజు



# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పద్మారావు

**తెలంగాణ వీణ ఆలేరు మండలం నవంబర్ 03**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన తమ్మడి పద్మారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఉద్యమకారులకు సాంస్కృతిక సారథిలో వెయ్యి ఉద్యోగాలు కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లలో 10% ఇండ్లు ఉద్యమకారులకు కేటాయించాలని అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉపేందర్ రెడ్డి

**తెలంగాణ వీణ ఆలేరు మండలం నవంబర్ 3**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు వారి వెంబడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆలేరు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సమగ్ర కుల గణనతో వెనుక బడిన వర్గాలకు న్యాయం

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం నవంబర్ 03**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో కుల గణనతో న్యాయం జరుగుతుందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలంలో జరిగిన కుల గణన అదారంగానే ప్రస్తుత ప్రభుత్వాలు రిజర్వేషన్లు,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. 76 ఏండ్ల స్వాతంత్ర భారతంలో పాలకులు స్వార్థంతో కుల గణన మానేసి, కేవలం జన గణన మాత్రమే చేస్తున్నారని ఫలితంగా అవకాశాలు ఉన్నా అణగారిన వర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు పొందలేక పోయారని అన్నారు. 2014 లో కుల గణన పేరుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా కుల గణన కాదుగదా జన గణన కూడ చేపట్ట లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సమగ్ర కుల గణన సర్వే, సంచార జాతులతో సహా సమగ్ర గణాంకాలు చెయ్యాలని, అప్పుడే అన్ని వర్గాల సంచారజాతులు, బిసి, ఎంబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా న్యాయం జరిగేందుకు సర్వే దోహద పడుతుందని అన్నారు. ఈ కుల గణనలో ప్రభుత్వ సిబ్బంది పార్టీలకు అతీతంగా సంచార జాతులతో సహా అన్ని కులాలు, వర్గాలను గుర్తించి నమోదు చెయ్యాలని కోరారు.

# కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించిన భువనగిరి ఎంపీ

**తెలంగాణ వీణ ఆలేరు మండలం నవంబర్ 03**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం నూతన కలెక్టర్గా హనుమంతరావు బాధ్యతలు స్వీకరించడంతో బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరె ప్రశాంత్ గౌడ్,తదితరులు ఉన్నారు



# సానెం అర్జున్ గౌడ్ కు నివాళులు అర్పించిన ప్రకాష్ గౌడ్. విశారదన్ మహరాజ్.

**శంషాబాద్. నవంబర్ 3. తెలంగాణ వీణ .**

టీపిసిసి కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్ తండ్రి దివంగత అర్జున్ గౌడ్ కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. డీఎస్పీ పార్టీ ప్రెసిడెంట్ విశారదన్ మహరాజ్ నివాళులు అర్పించారు. శ్రీనివాస్ గౌడ్ తండ్రి సానేం అర్జున్ గౌడ్ ఇటీవల మరణించగా ఆయన దశ దినకర్మను ఆదివారం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. డి.ఎస్.పి పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ హాజరై అర్జున్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అర్జున్ గౌడ్ కుమారులు శ్రీనివాస్ గౌడ్ అనిల్ గౌడ్ లను పరామర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.





# బ్యాడ్మింటన్ స్టార్ కిదాంబి శ్రీకాంత్ కు రష్మిక వార్నింగ్..



రష్మిక మందన్నా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. సినిమాలతో పాటు ఏదో అంశంతో వార్తల్లో నిలుస్తూ వస్తుంది నేషనల్ క్రష్. ఇటీవల రష్మిక వార్తల్లో వ్యక్తిగా నిలిచింది. దీపావళి వేడుకలను సెలబ్రేషన్స్‌ని విజయ్ దేవరకొండ ఇంట్లో జరుపుకుందని.. పెళ్లికి ముందే అత్తవారింట్లో వేడుకల్లో పాల్గొందని పలువురు కామెంట్స్ చేశారు. ఇప్పటికే విజయ్, రష్మిక లవ్‌లో ఉన్నారని రూమర్స్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ఇద్దరూ పెళ్లి చేసుకోవడం దాదాపు ఖరారైనట్లేనని నెటిజన్స్ పేర్కొన్నారు. ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇటీవల ఇద్దరు ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. ఆ తర్వాత విజయ్ దేవరకొండ ఇంట్లో కనిపిచింది. తాజాగా తన స్టయిలిస్ట్ శ్రావ్య ఇచ్చిన బ్యాచిలర్ పార్టీకి హాజరైంది. శ్రావ్య, రష్మిక ఇద్దరు మంచి ఫ్రెండ్స్ అట. శ్రావ్యకు భారత్ స్టార్ బ్యాడ్మింటన్ కిదాంబి శ్రీకాంత్‌కు ఈ ఏడాది ఆగస్టు 10న నిశ్చితార్థం జరిగింది. ఈ జంట త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నది. %అయితే, శ్రావ్య ఇచ్చిన బ్యాచిలర్ పార్టీకి రష్మికతో పాటు పలువురు హాజరయ్యారు. అయితే, వేడుకను శ్రావ్య ఇన్‌స్టామ్‌లో పోస్ట్ చేస్తూ.. ఇదే నా చివరి లేడీ బ్యాచిలర్ పార్టీ అంటూ పోస్ట్ చేసింది. దీనికి రష్మిక మేడం శ్రావ్యను జాగ్రత్తగా చూసుకోవాలని.. ఇకపై తను నీదంటూ చెప్పినట్లు సమాచారం. దీనికి కిదాంబి శ్రీకాంత్ రష్మిక పోస్ట్‌కు బదులిస్తూ శ్రావ్యను మహారాణిలా చూసుకుంటానని చెప్పినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం, ఇది అంశం వైరల్‌గా మారింది. నాగార్జున, విజయ్ దేవరకొండ వద్ద శ్రావ్య పని చేసినట్లు తెలుస్తున్నది. దీంతో విజయ్‌తోనే సైతం మంచి ఫ్రెండ్ అని.. శ్రావ్య వెడ్డింగ్ ధూంధాంగా చేద్దామని రష్మిక అన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. రష్మిక మందన్న వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో పుష్ప-2లో నటిస్తున్నది. చావ, సికిందర్, కుబేర, రేయిన్‌బో, ద గర్ల్స్ ఫ్రెండ్, థామా సినిమాల్లో నటిస్తున్నది.

# దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్'


## ఓటీటీలో రిలీజ్ డేట్ వచ్చేసింది..



దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా నటించిన చిత్రం లక్కీ భాస్కర్. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదలైంది. ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో మూవీ విజయవంతంగా రన్ అవుతోంది. భారీగానే వసూళ్లు రాబడుతున్నది. ఈ క్రమంలో ఓటీటీలోకి ఎప్పుడు విడుదలవుతుంది.. ఏ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుందని అభిమానులు ఆరా తీస్తున్నారు. అయితే, థియేటర్ రన్ ముగిసిన తర్వాత లక్కీ భాస్కర్ మూవీని నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తున్నది. నవంబర్ 30 నుంచి స్ట్రీమింగ్ అయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అయితే, ఇప్పటి వరకు మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన లక్కీ భాస్కర్.. దుల్కర్ సల్మాన్ మహానటి, సీతారామం తెలుగులో నటించిన మూడో చిత్రం. ఈ మూవీలో దుల్కర్ నటనకు అభిమానులు ఫిదా అయ్యారు. %80వ దశకం నేపథ్యంలో సాగే ఈ చిత్రం మధ్యతరగతి బ్యాంకర్ జీవితం ఆధారంగా తెరకెక్కించారు. ప్రైవేట్ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తూ.. చాలీ చాలని జీతం, అప్పులో ఇబ్బందులు.. తమ్ముడు, చెల్లి, నాన్న, భార్య బాగోగులు చేసుకుంటూ బ్యాంక్‌లో బెస్ట్ ఎంప్లాయ్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తుంటారు. అయితే, ఆశించిన జీతం, ప్రమోషన్స్ మాత్రం ఉండవు. ఓ వైపు అప్పులతో ఇంటా, బయట భాస్కర్ అవమానాలను ఎదుర్కొంటాడు. ఆ తర్వాత ఓ ఆటకు బానిసవుతాడు.. దాంతో డబ్బు సరిపడా రావడం.. అక్కడితో ఆగకుండా హర్షద్ మెహతా బ్యాంక్ స్కామ్‌లోనూ భాగం అవుతాడు. తనకు తెలిసిన, వచ్చిన జూదాన్ని తెలివిగా ఆడుతూ కోట్లు ఆర్జిస్తుంటాడు. ఆ సంపాదనతో అతను ఎలా చిక్కుల్లో పడుతాడు.. మళ్లీ బయటపడుతాడా? అనేది సినిమా స్టోరీ. ఇక ఈ మూవీ మూడురోజుల్లోనే రూ. 40కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. యూఎస్ బాక్స్ ఆఫీస్ వద్ద కూడా హాఫ్ మిలియన్ డాలర్ క్లబ్‌లో చేరింది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫర్ సినిమాస్ నిర్మించింది.

# దీపావళి బ్లాక్ బస్టర్ 'క'...

## మూడు రోజుల్లో రూ.19 కోట్లు




చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది క చిత్రం. టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. కిరణ్ అబ్బవరం సోంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మించారు. నయన్ సారిక కథానాయికగా నటించింది. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. తొలిరోజే రూ.6 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం మూడు రోజుల్లో రూ.19 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం తెలిపింది. కిరణ్ అబ్బవరంకు కూడా చాలా రోజుల తర్వాత హిట్ పడడంతో మూవీని చూడడానికి ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కడుతున్నారు. %ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభినయ వాసుదేవ్ (కిరణ్ అబ్బవరం) అనాథ. ఎప్పటికైనా తన తల్లిదండ్రులు తిరిగొస్తారన్న ఆశతో జీవిస్తుంటాడు. ఇతరుల ఉత్తరాలు చదువుతూ.. వాటిని తన సొంత వాళ్లే రాసినట్లు ఊహించుకుంటూ.. ఆ రాతల్లో తాను పోగొట్టుకున్న బంధాల్ని చూసుకుంటాడు. ఈ ఆనందం రోజూ ఉండాలని, తనో పోస్ట్‌మ్యాన్ కావాలని నిశ్చయించుకుంటాడు. ఆ అలవాటులో భాగంగా శరణాలయం వార్డెన్ ఉత్తరం చదువుతూ వార్డెన్‌కి దొరికిపోతాడు. అతను వాసుదేవ్‌ని కొట్టి, మందలించి వదిలిపెట్టేస్తాడు. ఓ రోజు వార్డెన్ దగ్గరున్న డబ్బును దొంగిలించి, శరణాలయం నుంచి పారిపోతాడు వాసుదేవ్. తన కూతురు ఆపరేషన్‌కోసం వార్డెన్ దాచుకున్న డబ్బు అది. ఆ డబ్బు పోవడంతో వార్డెన్ షాక్‌కి గురవుతాడు. ఆపరేషన్ జరగకపోవడంతో అతని కూతురు చనిపోతుంది. ఇవేమీ పారిపోయిన వాసుదేవ్‌కి తెలీదు. తాను ఆ డబ్బుతో వేరే ఊరు చేరుకొని తన ఆశయసాధన కోసం టెన్త్ వరకూ చదువుపూర్తి చేస్తాడు. కృష్ణగిరి అనే ఊళ్లో అసిస్టెంట్ పోస్ట్‌మ్యాన్ ఉద్యోగం ఖాళీగా ఉందని తెలిసి, ఆ ఊరు చేరుకుంటాడు. ఇక అక్కడ ఎదురైన పరిణామాలేంటి? అసలు వాసుదేవ్ ఆ జైల్లో ఎందుకు పడ్డాడు? అతడ్ని ఇంటరాగేట్ చేస్తున్న వాళ్లు ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsible for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written